బహుజనులకు న్యాయంచేసే పార్టీ కాంగ్రెస్



మంత్రి వివేక్‌ను సన్మానిస్తున్న లక్ష్మీకాంత్ సునీల్

కవాడిగూడ, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పక్షమని, దళిత బహుజన మైనార్టీలకు తగిన గౌరవం ఇస్తుందని ఆ పార్టీ సికింద్రాబాద్ జిల్లా అధికార ప్రతినిధి లక్ష్మీకాంత్‌సునీల్ అన్నారు. దళిత పక్షపాతి స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ బాటలోనే తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ అని, సీఎం రేవంత్‌రెడ్డి కూడా అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తున్నారని ఇందుకు నిదర్శనం రెండోసారి మంత్రివర్గ విస్తరణ నిదర్శనం అన్నారు. ఆదివారం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని లక్ష్మీకాంత్ సునీల్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

మంత్రి వివేక్‌కు సన్మానం





నల్లకుంట: తెలంగాణ రాష్ట్ర మంత్రిగా రాజ్‌భవన్‌లో ఆదివారం ప్రమాణ స్వీకారం చేసిన చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌వెంకటస్వామికి శాలువాకప్పి, పూలబొకే అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జైభీమ్ సేన ఫైట్ ఫర్ రైట్స్ సంస్థ జాతీయ అధ్యక్షుడు పి.బల్వంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

● కవాడిగూడ: మంత్రిగా ప్రమాణం చేసిన గడ్డం వివేక్‌వెంకటస్వామిని శాలువాతో మాల వారియర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు జంగా శ్రీనివాస్ సత్కరించారు.

ప్రతి ఒక్కరూ దేశ భవిష్యత్‌కు పాటుపడాలి

మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్.విద్యాసాగర్‌రావు



మాట్లాడుతున్న మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్.విద్యాసాగర్‌రావు

రాంనగర్, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): సివిల్స్‌కు ప్రిపేర్ అయ్యే ప్రతి ఒక్కరూ దేశ భవిష్యత్ కోసం పాటుపడాలని మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్.విద్యాసాగర్‌రావు సూచించారు. ఆదివారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో కృష్ణప్రసాద్ 21 సెంచరీ ఐఏఎస్ అకాడమి ఆధ్వర్యంలో ఐఏఎస్ ఫలితాలలో టాపర్లకు సన్మాన, సివిల్స్‌కు ప్రిపేర్ అయ్యే విద్యార్థులతో ముఖాముఖీ కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దేశం అభివృద్ధిలో ఐఏఎస్‌ల పాత్ర కీలకమైనదన్నారు. అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్ మాట్లాడుతూ ఐఏఎస్ కావడం కోసం ప్రిపేర్ అయ్యే విద్యార్థులు తమకు ఇష్టమైన సబ్జెక్ట్‌ను ఎన్నుకుని ఆ దిశలో సాధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమి చైర్మన్ కృష్ణప్రదీప్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు ఎం.గోపాలకృష్ణ, బీపీ.ఆచార్య, వీఎస్.విష్ణు, బి.చక్రపాణి, చిరంజీవులు, ప్రొఫెసర్ జి.గణేష్, డాక్టర్ ఆనంతపద్మారావు, ఐపీఎస్ రిటైర్డ్ అధికారి కె.పి.డాక్టర్ భవానీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలత్రిపుర సుందరి ఆలయ వార్షికోత్సవం

కవాడిగూడ, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): కవాడిగూడ డివిజన్ దోమలగూడ అడ్వకేట్స్ కాలనీలోని శ్రీ బాలత్రిపుర సుందరీ దేవి, పంచముఖి హనుమాన్ ఆలయంలో వార్షికోత్సవాన్ని ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఆలయ ఫౌండర్ చైర్మన్, మాజీ కార్పొరేటర్ టి రవీందర్, కవాడిగూడ కార్పొరేటర్ జి.రచనశ్రీ, ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు దిలీప్‌యాదవ్, రాష్ట్ర నాయకులు జి.వెంకటేష్, పరిమల్‌కుమార్, తాళ్లబస్తీ కమిటీ నాయకులు శివరాజ్, వై.శ్రీనివాస్‌గౌడ్, ఆలయ అర్చకులు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా 'విమలా సుధాకర్‌రెడ్డి' సేవలు

బర్కత్‌పుర, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): విమలాసుధాకర్‌రెడ్డి ఫౌండేషన్ సేవలను రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతం చేస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ దేవిరెడ్డి విజితారెడ్డి తెలిపారు. విమలా సుధాకర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆదివారం బర్కత్‌పురలోని ఫౌండేషన్ కార్యాలయం వద్ద జీహెచ్ఎంసీ పారిశుధ్య సిబ్బంది 30మందికి చీరలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తమ ఫౌండేషన్ సేవలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్‌చైర్మన్ దేవిరెడ్డి శ్వేతారెడ్డి, ప్రతినిధులు సుశీల, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత సేవలకు దరఖాస్తుల ఆహ్వానం

చిక్కడపల్లి, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): ఎవరైనా ఆర్థికంగా బాధలో ఉన్న సీనియర్ సిటిజన్స్(లేడీస్)కు వంశీ సీనియర్ సిటిజన్ హోమ్ ఉచితంగా సేవలందిస్తుందని హోమ్ నిర్వాహకులు వంశీ రామరాజు తెలిపారు. ఏడుగురికి మాత్రమే అవకాశం ఉందన్నారు. రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్‌పేట మున్సిపల్ పరిధిలోని వంశీ సీనియర్ సిటిజన్స్ హోమ్ వేగేశ్న ఫౌండేషన్ వంశీఆశ్రమంలో సంప్రదించాలని లేదా 9704493852 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

సహాయ పరికరాల దరఖాస్తు గడువు పొడిగించాలి

చిక్కడపల్లి, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులు సహాయ పరికరాలు పొందేందుకు దరఖాస్తు గడువును ఈనెల 30 వరకు పొడిగించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్‌డీ) రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఆదివారం ఈ మేరకు రాష్ట్ర గౌరవాధ్యక్షులు వరమ్మ, అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వెంకట్, అడివయ్య ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా సహాయ పరికరాలు మంజూరు చేయాలని నిర్ణయించడం పట్ల హర్షం ప్రకటించారు. అయితే ఈనెల 6న నోటిఫికేషన్ విడుదల చేశారని, 7వ తేదీనుంచి 18 లోపల ఆన్‌లైన్‌ద్వారా దరఖాస్తు చేసిన వారికి మాత్రమే పరికరాలు మంజూరు చేయాలని నిర్ణయం చేయడం సరికాదన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చిక్కడపల్లి, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ సిటీ-1 పరిధిలో సోమవారం విద్యుత్ సరఫరా ఉండదని సీబీడీ ఏడీఈ వినోద్‌కుమార్ తెలిపారు. గాంధీనగర్ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి 1, లిటిల్ ఫ్లవర్ స్కూల్ పరిధిలో 9 నుంచి 11, ఇందిరాపార్కు పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి 5, బ్యాంక్ ఆఫ్ బరోడా పరిధిలో 3 నుంచి 3.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

బీజేపీ గోల్నాక డివిజన్ పూర్తిస్థాయి కమిటీ

గోల్నాక, జూన్ 8(ఆంధ్రజ్యోతి): బీజేపీ గోల్నాక డివిజన్ పూర్తిస్థాయి నూతన కమిటీ నియామకం జరిగినట్లు పార్టీ డివిజన్ అధ్యక్షుడు సూదగాని శ్రీధర్‌గౌడ్ ఒక ప్రకటనలో ప్రకటించారు. పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులుగా ఆర్‌వీఎల్.రమేష్, కె.శోభాచందర్, జి.రమేష్, వి.హరి, ప్రధానకార్యదర్శులుగా కర్రీ రవీందర్, కె.కృష్ణ, కార్యదర్శులుగా ఎల్.చంద్రకాంత్, టి.రాజురెడ్డి, రేణుక, కట్టెలసతీష్, కోశాధికారి ఎం.జ్యోతి, కార్యవర్గ సభ్యులుగా పి.అశోక్, అజయ్‌సింగ్, పి.గాంధీ, నామ్‌దేవ్‌షిండే, కె.కిరణ్, ప్రకాష్‌రెడ్డి, బండారి బాలకృష్ణ, అంబోజీరాజు, ఆర్.స్వప్న, ఎస్.రోజ, బి.మంజుల, బి.రాజేశ్వరి, శ్రీనివాస్‌గుప్త, ఎస్.అనిల్‌కుమార్, కె.సురేష్, మహేందర్‌యాదవ్, సింగీతం సౌజన్య, జి.చంద్రమోహన్, ఎన్.నర్సింగ్, జగదీష్, వై.ఉమారాణి, భూషణం, దిలీప్‌లు ఎన్నికయ్యారని తెలిపారు. అలాగే పార్టీ డివిజన్ వివిధ అనుబంధ కమిటీల అధ్యక్షుల నియామకాలను కూడా ఆయన ప్రకటించారు. పార్టీ ఓబీసీమోర్చా అధ్యక్షుడిగా బి.ఈశ్వర్‌రావు, బీజేవైఎం డివిజన్ అధ్యక్షుడిగా టి.శ్రీరామ్, పార్టీ ఎస్సీ మోర్చా డివిజన్ అధ్యక్షుడిగా కె.కృష్ణ, పార్టీ మహిళా మోర్చా డివిజన్ అధ్యక్షురాలుగా ఎస్.సావిత్రి, పార్టీ మైనార్టీ మోర్చా అధ్యక్షుడిగా ఎం.డి.మోసీన్, పార్టీ ఎస్టీ మోర్చా డివిజన్ అధ్యక్షుడిగా జె.అరుణ్‌నాయక్ ఎన్నికయ్యారని తెలిపారు.

మృగశిర సందడే!

● ముషీరాబాద్ చేపల మార్కెట్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే గోపాల్



చేపల మార్కెట్‌లో ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే ముఠాగోపాల్

ముషీరాబాద్, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): మృగశిర కార్తె, పైగా ఆదివారం కావడంతో ముషీరాబాద్ చేపల మార్కెట్ కొనుగోలుదారులతో కిటకిటలాడింది. స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ చేపల మార్కెట్‌ను పరిశీలించారు. కొనుగోలుదారులకు, వ్యాపారులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మార్కెట్‌లో చేపల ధరలు, చేపల వివరాలను వ్యాపారులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేతో పాటు బీఆర్ఎస్ ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్, పార్టీ సీనియర్ నాయకులు దీన్‌దయాల్‌రెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

శుభ్రం, కటింగ్ చేసే వారికి డిమాండ్

చేపల మార్కెట్‌లో చేపలను శుభ్రం చేసి కటింగ్ చేసేవారు పెద్ద ఎత్తున డబ్బులు వసూళ్లు చేశారు. కిలో చేపల కటింగ్‌కు రూ.20 నుంచి రూ.30 తీసుకున్నారు. మృగశిర కార్తె సందర్భంగా చేపలను కటింగ్ చేసేవారు 150 నుంచి 200 మంది తెల్లవారుజాము నుంచి మధ్యాహ్నం వరకు తీరిక లేకుండా పనిచేశారు. చేపలు కొనుగోలు చేసిన వారు వారి వద్ద అర గంట నుంచి గంట వరకు వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.



జోరుగా ముషీరాబాద్‌లో చేపల అమ్మకాలు



చేపల కటింగ్ వద్ద గుమిగూడిన జనం

బక్రీద్ ఎఫెక్ట్‌తో తగ్గిన ధరలు



మృగశిర కార్తె అంటే పెద్ద ఎత్తున చేపల దిగుమతి అమ్మకాలు మార్కెట్‌లో కొనసాగుతాయి. కానీ ఈ సంవత్సరం బక్రీద్ ఎఫెక్ట్ వల్ల మార్కెట్‌లో చేపల ధరలు తగ్గాయి. మొన్నటి వరకు కొర్రమీను కిలో రూ. 550 నుంచి 600లకు విక్రయించగా మృగశిర కార్తె రోజు రూ.450 నుంచి రూ.500లకు విక్రయించాం. బొత్స, రవ్వ చేపల ధరలు సాధారణ రోజుల ధరలకే విక్రయించాం. మృగశిర కార్తె వ్యాపారులను ఈ సంవత్సరం నిరాశపరిచింది.

- జి.ప్రసాద్, చేపల వ్యాపారి



మార్కెట్‌లో తూకం తనిఖీలుచేస్తున్న లీగల్ మెట్రాలజీ శాఖ జిల్లా ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

రాంనగర్ పద్మశాలీ సంఘం అభివృద్ధికి కృషి

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే గోపాల్



రాంనగర్ పద్మశాలీ సంఘం ప్రారంభోత్సవంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు

రాంనగర్, జూన్ 8 (ఆంధ్రజ్యోతి):రాంనగర్ పద్మశాలీ సంఘం అభివృద్ధి, సభ్యులు, ప్రజల సంక్షేమానికి కృషి చేస్తామని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, మాజీ ఎంపీ ఎం.అంజన్‌కుమార్‌యాదవ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఆదివారం రాంనగర్ రామాలయం వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన రాంనగర్ పద్మశాలీ సేవా సంఘం నూతన కార్యాలయాన్ని వారు ముఖ్యఅతిథులుగా హాజరై, ప్రారంభించి, మాట్లాడారు. పద్మశాలీలు విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో రాణించాలని సూచించారు. రాంనగర్ పద్మశాలి సేవా సంఘం నిర్వహించే సేవా కార్యక్రమాలకు తమవంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షుడు కోడం బాల్‌రాజ్, అఖిల భారత పద్మశాలీ సంఘం కోశాధికారి కొప్పుల దేవేందర్ అధ్యక్షత వహించారు. ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్, సంఘం ప్రధాన కార్యదర్శి పానుగంటి మురళీకృష్ణ నివేదికను సమర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలీ సంఘం ప్రధానకార్యదర్శి గడ్డం జగన్నాథ్, రాష్ట్ర అధ్యక్షుడు కె.మురళి, పద్మశాలీ సేవా సంఘం రాంనగర్ సలహాదారులు చెరుపల్లి యాదగిరి, కూరపాటి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు మిరియాల సత్తయ్య, కూరపాటి వెంకటేష్, వల్లకాటి బాబురావు, కర్నాటి శ్రీనివాస్, కందగట్ల రాజు, కందగట్ల శేఖర్, వనం చంద్రమౌళి, యాప్రాం నర్సింహ, సత్యనారాయణ, శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు జి.రూప, బీఆర్ఎస్ నాయకులు సుధాకర్‌గుప్తా, రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కోదండరాం



ఎమ్మెల్సీ కోదండరాంను సత్కరించిన సంఘం నేతలు

రాంనగర్, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): వీరశైవ లింగాయత్ లింగ బలిజ విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఎం.కోదండరాం సూచించారు. వీరశైవ లింగాయత్‌కు ప్రభుత్వపరంగా తగిన సహకారం అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఆదివారం నగరంలోని బిర్లామందిర్ ఆడిటోరియంలో రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం యువజన విభాగం ఆధ్వర్యంలో ఎస్ఎస్‌సీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యం అనే అంశాన్ని విద్యార్థులు గమనించాలన్నారు. ఈ సందర్భంగా 250 మంది విద్యార్థులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పట్లోళ్ల సంగమేశ్వర్, యువజన విభాగం అధ్యక్షుడు పెద్దిభట్ల భరత్ కుమార్, ప్రధానకార్యదర్శి కడపాల సోమేష్, కోశాధికారి నాయకోటి మహేష్, సమన్వయకర్త శివకుమార్, సెంట్రల్ కమిటీ సభ్యులు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు శివచరణ్, మహిళా అధ్యక్షురాలు సూర్యరవణి, ప్రధానకార్యదర్శి విద్యులత తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఈటలను కలిసిన కార్పొరేటర్



ఎంపీ ఈటలతో మాట్లాడుతున్న కార్పొరేటర్

ముషీరాబాద్, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్ డివిజన్ కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్ ఆదివారం బండారు దత్తాత్రేయ రాసిన ప్రజల కథేనా ఆత్మకథ పుస్తక ఆవిష్కరణకు హాజరైన ఎంపీ ఈటల రాజేందర్‌ను ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియా నవీన్‌గౌడ్, బీజేపీ నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. ముషీరాబాద్‌లో పార్టీ కార్యక్రమాలు, అభివృద్ధిపనులపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ ఎం.నవీన్‌గౌడ్, డివిజన్ అధ్యక్షుడు కంచి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పనిచేసే వారికే పదవులు: బీజేపీ

నల్లకుంట, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): పార్టీ పటిష్టత కోసం అంకితభావంతో పనిచేసే వారికి పదవులను బీజేపీ అధిష్టానం కల్పిస్తుందని నల్లకుంట మాజీ కార్పొరేటర్ వనం రమేష్ పేర్కొన్నారు. ఆదివారం బీజేపీ నల్లకుంట డివిజన్ ప్రధానకార్యదర్శిగా నియమితులైన మల్లికార్జున్‌ను పార్టీ కార్యాలయంలో ఆయన సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవులు పొందడంతో పాటు ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన ప్రజాసంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజాబాహుళ్యంలోకి తీసుకెళ్లాలని శ్రేణులకు సూచించారు.

'బీజేపీ విజయానికి శ్రేణులు కృషి చేయాలి'

రాంనగర్, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): రాబోయే ఏ ఎన్నికలు జరిగినా బీజేపీ విజయం సాధించడమే లక్ష్యంగా శ్రేణులు కృషిచేయాలని ఆ పార్టీ నేతలు పేర్కొన్నారు. ఆదివారం బీజేపీ అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్షుడు పి.సాయికృష్ణయాదవ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా జాతీయ ఓబీసీ మోర్చాకార్యవర్గ సభ్యులు పూసరాజు, బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ రేయ్యూరు శేషసాయిలు హాజరై మాట్లాడారు. బీసీ జనగణనపై కేంద్ర ప్రభుత్వం చేపట్టినందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రివర్గంలో బీసీలకు పెద్దపీట



మంత్రి శ్రీహరిని సన్మానిస్తున్న బాలరాజ్‌గౌడ్, విజయ్‌కుమార్‌గౌడ్ తదితరులు

రాంనగర్, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో భాగంగా బీసీలకు పెద్దపీట వేసిందని తెలంగాణ గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగొని బాల్ రాజ్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ యోలికట్టె విజయ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. రెండో విడత మంత్రివర్గంలో బీసీ వర్గానికి చెందిన వాకాటి శ్రీహరికి స్థానం కల్పించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం వాకాటి శ్రీహరి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆయనకు శాలువాకప్పి పూల బొకే అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు ప్రాధాన్యం ఇచ్చిన ఆ పార్టీ అధినేత రాహుల్‌గాంధీ, జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, సీఎం రేవంత్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్, జనగణన ప్రక్రియలో భాగంగా కులగణన చేసేలా మంత్రి చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్ కొత్వల్ పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కమిటీ

కవాడిగూడ, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యునైటెడ్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం దోమలగూడ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యునైటెడ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సాదుల శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా శతరాజు మురళి, జనరల్ సెక్రటరీగా సత్తు వెంకన్న, జాయింట్ సెక్రటరీగా మేడబోయిన నరసింహ, కోశాధికారిగా తలుపునూరి అశోక్, సభ్యులుగా మేదరి రాజేందర్, వడ్లకొండ నగేష్, రాష్ట్ర సలహాదారులు తేలుకంటి మురళి, స్టేట్ కో-కన్వీనర్ కాళ్ల ప్రభాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అధ్యక్షుడు చేతుల మీదుగా అందజేశారు.

భక్తిశ్రద్ధలతో రేణుకాఎల్లమ్మ ప్రాణప్రతిష్ఠ



శంకర్‌నగర్‌లోని రేణుకా ఎల్లమ్మకు ప్రత్యేకపూజలు నిర్వహించిన కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ దంపతులు


గోల్నాక, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): గోల్నాక డివిజన్ శంకర్‌నగర్‌లో రేణుకా ఎల్లమ్మ ప్రాణప్రతిష్ఠ మహోత్సవాన్ని ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈనెల 6న మొదలైన ఈ మహోత్సవాలు ఆదివారం ముగిశాయి. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మహోత్సవంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు కె.పద్మావతిడీపీ రెడ్డి, బి.వెంకటరెడ్డి పూజలు చేశారు. ఈ సందర్భంగా శంకర్‌నగర్ దేవాలయకమిటీ చైర్మన్ రావుల ప్రదీప్, అధ్యక్షుడు ఎ.బ్రహ్మాచారి, గౌరవాధ్యక్షుడు కె.శివరామకృష్ణ(రాజు), ప్రధానకార్యదర్శి టి.సతీష్, కోశాధికారి ఇ.పూర్ణచందర్, ఉపాధ్యక్షుడు సీహెచ్.శ్రీనివాస్‌గుప్త, ఆర్గనైజింగ్ సెక్రటరీలు కచ్చిగళ్ల శ్రీనివాస్, మురళీకుమార్, జాయింట్‌సెక్రటరీ ఆనంద్, సభ్యులుఎం.బల్దేవ్‌సింగ్‌ప్రతాప్‌రెడ్డి, దీప, బస్తీ పెద్దలు శ్రీహరి, జయరాములు, నర్సింలు, యాదయ్యగౌడ్, మహేష్, సందీప్, నవీన్ తదిరులు అతిథులనను సత్కరించారు.

గ్రేటర్‌లో 25 ఎస్టీ కాలేజీ హాస్టళ్లు ఏర్పాటు చేయాలి

సీఎం రేవంత్‌రెడ్డికి ఎంపీ ఆర్.కృష్ణయ్య లేఖ

రాంనగర్, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ హైదరాబాద్‌లో 15 ఎస్టీ కాలేజీ బాలికలు, 10 ఎస్టీ కాలేజీ బాలుర హాస్టల్స్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికు ఎంపీ ఆర్.కృష్ణయ్య ఆదివారం లేఖ రాశారు. ఈ మేరకు ఆదివారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎంకు రాసిన లేఖలోని వివరాలు తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో కాలేజీ కోర్సులు చదివే ఎస్టీ బాల, బాలికల హాస్టల్స్ 25లోపు ఉన్నప్పటికీ ఏ మాత్రం సరిపోవడం లేదన్నారు. కాలేజీ కోర్సులు చదివే ఎస్టీ అమ్మాయిలకు హైదరాబాద్‌లో 5, రంగారెడ్డి జిల్లాలో 4, మేడ్చల్‌లో 4 కాలేజీ హాస్టళ్లను మంజూరు చేయాలని కోరారు. ఎస్టీ అబ్బాయిలకు హైదరాబాద్‌లో 5, రంగారెడ్డిలో 4, మేడ్చల్‌లో 4 కాలేజీ హాస్టల్స్ మంజూరు చేయాలని ఆయన కోరారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటికి నివాళి



మాగంటి భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, టీడీపీ రాష్ట్ర నాయకుడు నైషధం సత్యనారాయణ తదితరులు

రాంనగర్, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి ప్రజలకు తీరనిలోటని మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, టీడీపీ రాష్ట్ర నాయకుడు నైషధం సత్యనారాయణ, కట్ట రాములు పేర్కొన్నారు. ఆదివారం ఆయన భౌతికకాయాన్ని సందర్శించి వారు నివాళులర్పించారు. అదేవిధంగా మాగంటి మృతి తీరని లోటని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు పి.సాయిబాబా, ప్రధానకార్యదర్శులు నల్లెల కిషోర్, బాల్‌రాజ్‌గౌడ్ పేర్కొన్నారు. టీడీపీలో తెలుగు యువత అధ్యక్షుడిగా, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా మాగంటి పనిచేశారని పేర్కొన్నారు.

బీఆర్ఎస్ అడిక్‌మెట్ డివిజన్ ఆధ్వర్యంలో

బీఆర్ఎస్ అడిక్‌మెట్ డివిజన్ ప్రధానకార్యదర్శి కె.సురేందర్ ఆధ్వర్యంలో ఆదివారం విద్యానగర్‌లో మాగంటి గోపీనాథ్ సంతాప సభ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నగర నాయకులు బి.రవియాదవ్, నేత శ్రీనివాస్, ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి హాజరై మాగంటి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పవన్, నానీ, ఆస్లాం, జగదీష్, టింకు, గిరి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

మాగంటి మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటు

గోల్నాక, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్ మృతిపట్ల అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తీవ్రదిగ్భ్రాంతి, విచారాన్ని వ్యక్తం చేశారు. ఆయన మృతితో నగరంలో పార్టీకి తీరనిలోటన్నారు. ఆదివారం మాదాపూర్‌లోని ఆయన నివాసంలో పార్థివదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళ్లు అర్పించారు. మాగంటి అంతిమయాత్రలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి టి.హరీ‌ష్‌రావుతో కలిసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గోపీనాథ్ అంతిమయాత్రలో అంబర్‌పేట ఎమ్మెల్యే వెంకటేష్



విద్యానగర్‌లో మాగంటి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు సురేందర్, రవియాదవ్ తదితరులు

మాగంటితో ఎమ్మెన్ జ్ఞాపకాలు

ముషీరాబాద్: అనారోగ్యంతో మృతి చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌తో బీఆర్ఎస్ ముషీరాబాద్ నాయకులు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఆయన టీడీపీ, బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు ముషీరాబాద్‌కు చెందిన సీనియర్ నాయకులు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు, అక్లక్ హుస్సేన్, వై.శ్రీనివాస్‌రావు మాగంటితో ఉన్న పరిచయాలను గుర్తుచేసుకున్నారు. ఆయన మృతి బాధాకరమన్నారు.